# నెల్లూరుజిల్లాలో డాక్టరు గోపాలరెడ్డి పర్యటన

## రానున్నఎన్నికలలో కాంగ్రెస్‌కుకలుగనున్న విజయచిహ్నావహ

## అస్పట్లు పదితాలూకాలలో పొర్లిప్రవహించిన ప్రజోత్సాహం

—★—

## కాంగ్రెస్‌వాదుల సహావేశాలు- పంచాయతీరాజ్య ప్రబోధాలు

కేంద్ర పబ్లిక్‌వర్క్సుశాఖామాత్యులు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిగారు, గత 22 తేది మొదలు 29 తేది రాత్రి రైలు ఎక్కేవరకు జిల్లాలో అవిరామంగా సంచరించారు. గూడూరు, నెల్లూరు, కోవూరు, కావలి, కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి, ఉదయగిరి, ఆత్మకూరు తాలూకాలలో వూపిరిసలుపని కార్యక్రమాలలో పాల్గొన్నారు. అందువల్లనే దీనిని "రోహిణి రుద్రతాండవం"లో సాగిన పర్యటనగా శ్రీ గోపాలరెడ్డిగారు అభివర్ణించారు. కాని వీరి పర్యటనకు సహకరించుటకుకాబోలు రోహిణి కాస్త శాంతించింది.

కాంగ్రెస్ సేవకులను కలసుకొని రానున్న ఎన్నికలకు వారిని జాగృతులను జేశారు. సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అవి అమలుజరుగుతున్న తీరును, అందులోని లోటుపాట్లను, ప్రజాభిప్రాయాన్ని ఆకళింపుజేసుకొని, దేశసౌభాగ్యానికి ఆ కార్యక్రమమే కీలకమని ప్రబోధించారు. నెల్లూరు, గూడూరులలో ఏర్పాటుజేయబడిన రవీంద్రుని శతవార్షిక జయంత్యుత్సవాలకు హాజరై గురుదేవుని బహుముఖ ప్రజ్ఞాప్రాభవాలను సంస్తుతించారు. క్షయాసుపత్రి క్రొత్తవార్డులకు ప్రవేశోత్సవం జరిపి దాని అభివృద్ధిని ఆకాంక్షించారు. ఒక వారంపాటు మండల ప్రజాజీవితంలో సంచలనాన్ని, చైతన్యాన్ని కల్గించింది శ్రీ గోపాలరెడ్డిగారి పర్యటన. వర్గ సంకుచిత స్వార్థ రాజకీయాల కతీతుడైన నాయకుడుగా కాంగ్రెస్‌లోని యిరుపక్షాలు, ప్రజలు శ్రీ గోపాలరెడ్డికి స్వాగతం పలికారు. గౌరవం జూపారు. వీరి పర్యటనలోని ప్రజోత్సాహం రాబోవు ఎన్నికల కాంగ్రెస్ విజయచిహ్న ప్రతిబింబమా అనిపించింది. మొత్తానికి విజయవంతమైన పర్యటన. దీనికి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి అభినందనీయుడు.

శ్రీ గోపాలరెడ్డిగారు యీదఫా తన పర్యటనలో జిల్లాలోపరిశ్రమల స్థాపనావశ్యకతకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి మాట్లాడారు. ఆంధ్రజిల్లాలన్నింటిలో — కడప చిత్తూరుకంటేగూడా — పరిశ్రమల విషయంలో నెల్లూరు ఎంతో వెనుకబడివున్నదని, పరిశ్రమలులేకుండా అభ్యున్నతిలేదని, దీనినిగూర్చి మండలియులు తీవ్రంగా ఆలోచించాలని శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి జేశారు.

శ్రీ గోపాలరెడ్డి కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నలమోతు చెంచురామానాయుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. అంజనప్ప ప్రభృతులు పాల్గొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమ వివరాలను దిగువయిస్తున్నాము.



### జిల్లాపరిషత్తు సమ్మేళనం

22 తేది సాయంకాలం నెల్లూరు వి. ఆర్. కాలేజి ప్రాంగణంలో ఏర్పాటు చేయబడిన జిల్లాపరిషత్తు ప్రథమ సమ్మేళనానికి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సమ్మేళనంలో జిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులు, పరిషత్ సభ్యులు, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సభాభవనం, ప్రాంగణం రంగు తోరణాలతో, పూలమొక్కలతో రమ్యంగా అలంకృతమైనవి.

సమ్మేళనానికి జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. రామకృష్ణ అధ్యక్షతవహించి, మంత్రికి సదస్యులకు స్వాగతమిచ్చారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారు జిల్లాలో సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని సమీక్షిస్తూ, జిల్లా 28 పంచాయతీ సమితులుగా విభజింపబడిందని, ప్రస్తుతం 17 సమితులు పనిచేస్తున్నవని; జిల్లాలో 66 సెకండరీ పాఠశాలలున్నవని; ఏడవ నెల విధి లక్షల లోటుతో ప్రారంభమైన జిల్లా పరిషత్తు బడ్జెటు నేడు కోటిరూపాయలైందని వివరించారు.

తర్వాత మాజీమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఘాటైన విమర్శలతో వుద్రేకంగా, వుద్వేగంగా వుపన్యాసం చేశారు.

పంచాయతీ సమితులకు నాటికి 5 పాళ్లు అధికారాన్ని మాత్రం యిచ్చి, 95 పాళ్లు ప్రభుత్వం చేతబట్టుకున్నదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. మంత్రులకంటే తెలివిగలవారు, వారికంటే బాగ పరిపాలనచేసేవారు సమితులలో వున్నారని చెప్తూ మంత్రులలో తప్పులు చేసేవారు లేరా అని ప్రశ్నించారు.

యుగోస్లేవియాలోని కమ్యూన్లు ఎంతో స్వతంత్రంగా, సమర్థవంతంగా, పూర్తి అధికారాలతో పనిచేస్తున్నవని, ప్రభుత్వం కమ్యూన్లకు గ్రాంట్లు యివ్వడం కాకుండ, కమ్యూన్లే తాము సేకరించే నిధులనుండి ప్రభుత్వానికి కొంతభాగం యిస్తున్నవని; యిచ్చట కూడా అలాంటి అధికారాలే సమితులకుండాలని, సమితులకు నిధులనుంచే అధికారం—ఆ సమితుల పరిస్థితులనుబట్టి — జిల్లా పరిషత్తులకుండాలని శ్రీ సుబ్బారెడ్డి వెలిబుచ్చారు. తాను అధికారంలోవుండి తన గిద్దలూరు సమితికి లక్షరూపాయల గ్రాంటును ప్రణాళికామంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మంజూరు చేయడాన్ని వుదహరిస్తూ, ప్రభుత్వంలోవుండి అలా వ్యవహరించడం అనుచితమని వ్యాఖ్యానించారు. సమితుల మీద స్వారీచేసే అధికారం డిస్ట్రిక్ కలెక్టర్లకు వుండకూడదని, సమితులలోగాని, పరిషత్తులలోగాని పొరపాటు జరిగితే సరిదిద్దుకోమని చెప్పాలని, బుద్ధిపూర్వకంగా తప్పు చేస్తే చర్యతీసుకోవాలని శ్రీ సుబ్బారెడ్డి వాక్రుచ్చారు.

వ్యవసాయ ప్రధానమైన మనకు పరిశోధనాలయాలు, సలహాలు, ఎరువుల అవసరం ఎక్కువని, ప్రస్తుతం ఎకరాకు యివ్వబడుతున్న 12 పౌన్ల ఎరువు కాపురుసారాయికి సరిపోతుందేగాని, పైరుకుచాలదని, ఎకరాకు కనీసం 240 పౌన్ల ఎరువు అవసరమని, ముందు యీ ఎరువు సమస్యను పరిష్కరించాలని వుద్ఘాటించారు. డాక్టర్లు లేకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను ప్రారంభించవద్దని సలహా యిచ్చారు.

పిమ్మట శాసనసభ్యులు శ్రీ వంగల్లు కోదండరామరెడ్డిగారు ప్రసంగిస్తూ, ఫిల్టర్ పాయింట్లు, బోరింగ్ పెట్లు సమితులకు అందుబాటు చేయడం అవసరమన్నారు.

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు మాట్లాడుతూ, నిర్బంధ ప్రాథమిక విద్యను విజయవంతంగా అమలు జరుపవలసిందిగా సమితి అధ్యక్షులను కోరారు. ఆంధ్ర హైవేసుశాఖ అసమర్థతను, అశ్రద్ధను వివరిస్తూ, నిర్మాణమై రాకపోకలు ప్రారంభం కాకుండే దుస్థితిపాలైన కోవూరు, గూడూరు సైఫాన్ ట్రంకు రోడ్లను సాదృశ్యంగా పేర్కొన్నారు.

—కొరవ 8-వ పేజీలో.

### కోపాలకు గురికాని గోపాలరెడ్డి

అధికారానికివచ్చే వ్యక్తి ప్రజాసేవే పరమావధిగా ఎంచుకోవాలని, తనమన తత్వాలు వదలి సమష్టి క్షేమానికి పని జేయాలని, అలా వ్యవహరించినప్పుడు ముందు కొందరి అసంతృప్తికి గురికావలసి వచ్చినా, తర్వాత అర్థంజేసుకోగలరని శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి జిల్లాపరిషత్తు సమ్మేళనం వుపన్యాస సందర్భంలో హితబోధజేస్తూ యిలా అన్నారు.—"గోపాలరెడ్డిగారినిజూస్తే యీనాడు ఎవ్వరికీ కోపంలేదు. స్వలాభానికై వారి వద్దకు వెళ్ళితే మూతిముడుచుకొని, ముఖం తిప్పుకుంటారు. పదిమందికి సంబంధించిన విషయమైతే వికసిత వదనంతో సావధానంగా వింటారు; చేస్తారు."

వసంతకుసుమాకరము
అతిమూత్రము.
మధుమేహము.
మొదలగుమేహవ్యాధులు
పోగొట్టి ఆరోగ్యము
నిచ్చును.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
చింతలూరు.
—బ్రాంచి:—
ట్రంకురోడ్, నెల్లూరు.

# చిత్ర జగత్

మా మద్రాసు సినీవిలేఖరి 'చిత్రశర్మ'

## చిత్రలోకాభిరామాయణం . . .

### కంఠసాల

కపిలవాయి పాటలో హాయి, అద్దంకివారి కంఠంలో ఒద్దిక, ఈ రెంటితో పాటు స్వీటుగా కంచుగొంతుతో కమ్మగా తెలుగుజాతి పదిహేను సంవత్సరాలుగా శ్రవిస్తున్నది ఘంటసాల కంఠరవళి.

అసలు ఘంటసాలను కంఠసాల అనడం చాలామందికి యిష్టం.

పాతాళభైరవి రోజుల్లో అతను పాడింది పదమై ప్రాణపదమైపోయింది అందరికీ. మరి అతని కంఠంమీద మనవాళ్లకది "ఎంతఘాటు ప్రేమయో!"

ఘంటసాల తెలుగు సినీరంగంలో క్రమంగా మూడురకాలుగా చెలామణి అయినాడు. గాయకుడుగా, సంగీత దర్శకుడుగా, చిత్రనిర్మాతగా అతడు పేరు తెచ్చుకున్నాడు. అయితే రాణించగలిగినది గాయకుడుగానే. చిత్రనిర్మాతగా అతను అజ్ఞానంవల్లకాక, అదృష్టం లేకపోవడంచేత దెబ్బతింటున్నాడు. సంగీత దర్శకుడుగా అతను అన్నీ ఒకచే బాణీలో పరకరేఖలవంటి పాటలిస్తారనే పేరుపడ్డాడు. నిజానికి అతని పాటలన్నీ కళ్యాణి, భైరవి అనేరాగాల్లోనే పడిపోతూ వుంటాయి.

ఇక గాయకుడుగా అతని కంఠస్వరం అతనికొక వరం. అదే ఇహమే కాదు పరంకూడా. తెలుగుయువత ఘంటసాలను తమ కంఠస్వరంతో మన్నించడానికి అదే కారణం!

ఇటీవల జబ్బుపడి కోలుకున్నాడు ఘంటసాల.

### మూడు ముక్కామల....

"మూడే ముక్కలు..." అంటూ విని పొమ్మన్నారు నట దర్శక నిర్మాత శ్రీ ముక్కామల.

"అందుకే 'ముక్కా' మల అన్నారు మిమ్మల్ని" అని వెళ్లిపోబోగానే...

'ఏమేం చేస్తున్నా రంటారు ప్రస్తుతం?' అన్నారు.

'మీరే చెప్పాలి'

"చాలా సిన్సియర్‌గా ఒక కార్యభారం పైనపెట్టుకుని కదలేరాలని చూస్తున్నాను".

"సిన్సియారిటీవుంటే ఇకనేం? ఆ 'టీ' ఉంటే మరేం పర్వాలేదు. అది అయిపోకుండా చూసుకోండి. ఇంతకూ ఏమిటీ ఆ కార్యభారం" అనగానే "ఋష్యశృంగ" అన్నారు ముక్కామల.

శేషాచలంశెట్టి (టింగురంగా, గాలిమహ[illegible]) నిర్మించిన "ఋష్యశృంగ" పౌరాణిక చిత్రానికి శ్రీ ముక్కామల కృష్ణమూర్తి దర్శకత్వం వహించారు. ఇందులో గుమ్మడి, హరనాథ్, రాజసులోచన, ఆశాలత వగైరాలు నటించారు.

"ఎటుకదిలేతటు మడిగి చెప్పినమాటకొనే పురాణమైనా కధాంశం దాని రూపు రేఖలుమాపి సినిమా తీయులేదు. తప్పకుండా చూడండి" అన్నారు ముక్కామల.

అందులో నన్ను 'మరీ బాగా చూడండి', అన్నాడు యువనటుడు హరనాథ్.

### కథక చక్రవర్తి....

తెలుగుకథను కన్నవారెవరైనా, చేరాని చేయికట్ల కని పెంచినవారిలో శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి ఒకరు. తెలుగుతనం గుబాళించి, తెలుగు గుండె గుబుక్కుమనే తెలుగు వాసనగల కథలను తెలుగునుడితో కలుకుబడితో తీర్చిదిద్దిన కొద్దిమందిలో శ్రీ మల్లాది ఒకమహాశిల్పి. సాహిత్యరంగంలో అన్ని మూలలు ఎరిగిన పండితుడు. అటువంటి ప్రజ్ఞానిధి, విజ్ఞానఖని దొరకడమే తెలుగుతెరకు అదృష్టం.

కానీ ఈఅదృష్టం అయినను అదృష్టంగానే వుంచి రాణించింది చాలాకాలం. సముద్రాల అట్టడుగున ఆణిముత్యంలా ఆయన వుండిపోయారు.

రేచుక్క, చిరంజీవులు, చిన్నకోడలు, చివరకు మిగిలేది, కన్యాశుల్కం, సువర్ణసుందరివంటి ఏకొద్ది చిత్రాలలోనో ఆయన పేరు తీరు కనిపిస్తాయి.

అయినా ఈసాహిత్యసముద్రుడు తనఅపార వైశాల్యానికి తగ్గట్టు సినీలోకంలో రాణించ లేదు.

ఆయన కథలు తెలుగుతెరకు లేవడం నిర్మాతల విధి-కాకపోతే విలాసం!

### రమణారెడ్డి ఘుమాయింపు

చిక్కనైన వాచకానికి, చక్కని తెలుగు నటనకూ, రెంటికీ వన్నెతెచ్చి వాసిపూనే ప్రతిభగా చిత్రలోకంలో ఒక్కటే పేరు, ఒక్కటేతీరు. ఆ పేరు తీరూ, తీరు పేరు రమణారెడ్డి!

ఆపలే నల్లపూసలా, దారపోగులావుండే రమణారెడ్డి తొలిసారిగా వెలిసింది కాళికేని తొలిచిత్రం 'పల్లెటూరు'లో. అందులో 'విలన్' రంగారావుకు సహాయకుడుగావుండి "బుర్ర మంచి అనుభవం నీదిరా బ్రదర్" అంటూ అతనుచేసిన నటన మరపురాదు. 'తోడూ యూరాయి'లో కరణంనుంచి, 'భార్యాభర్తలు'లో ప్లీడరు గుమాస్తాదాకా అతని ప్రతిచిత్రం అతనికొక యోగ్యతా పత్రం!

ఇటు మ్యాజిక్ ప్రదర్శన, అటు చిత్రనటన పోషించి పాడూ లేదూ ఒక్కతీరుగా రాణిల్లుతున్న రమణారెడ్డి - తెలుగుతెరకు విక్రమసింహపురం సమర్పించిన వెలలేని కానుక!

ఇటీవల తెలుగునాట ఈ నటుడు సన్మానాలు అందుకున్నారు.

---

## పంచాంగం

### వృష్టి

జూన్ 6 తేది రాత్రినుండి 21 తేదీవరకు సర్వత్రా సువృష్టియే యుండును.

### మృగశిరకార్తె

జూన్ 21 తేదీవరకు మృగశిరకార్తె.

### అధికజ్యేష్ఠ నివృత్తి

జూన్ 13 తేదీతో అధికమాసము పూర్తి.

### జూన్ నెల తిథులు

| | | | |
|---|---|---|---|
| 3 శని | పంచమి | రా. 11-49 | గం. ని. |
| 4 ఆది | షష్ఠి | రా. 9-9 | ,, |
| 5 సోమ | సప్తమి | సా. 6-35 | ,, |
| 6 మంగళ | అష్టమి | సా. 4-9 | ,, |
| 7 బుధ | నవమి | మ. 1-59 | ,, |
| 8 గురు | దశమి | మ. 12-10 | ,, |
| 9 శుక్ర | ఏకాదశి | ఉ. 10-45 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

---

THE CANARA BANKING CORPORATION Ltd..

(Estd : 1906)    (Regd., Office : UDIPI; S. I.)

Administrative Office : MANGALORE-1.

(A SCHEDULED BANK)

కార్పొరేషన్ బ్యాంకు

డిపాజిట్లమీద యీ క్రింద పేర్కొనిన వడ్డీరేట్లిచ్చుటకు సంసిద్ధముగావుంది

| టరమ్ డిపాజిట్లు:- | | | ఏడాదికి నూటికి:- |
|---|---|---|---|
| 3 రోజులకు | ఆపైన | 30 రోజులకు | 3½ |
| 31 రోజులకు | ,, | 60 రోజులకు | 3¾ |
| 61 రోజులకు | ,, | 90 రోజులకు | 4 |
| 91 రోజులకు | ,, | 12 నెలలలోగా | 4¼ |
| 12 నెలలకు | ,, | 24 నెలలలోగా | 4½ |
| 24 నెలలకు | ,, | 48 నెలలలోగా | 4¾ |
| 48 నెలలకు | ,, | 60 నెలలలోగా | 5 |
| 5 సంవత్సరాల వజ్రోత్సవ డిపాజిట్లకు : | | | 5¼ |
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు : | | | 3 |

ఇంకా ఇతర వివరాలకు,

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్యాంకి యీ క్రింది బ్రాంచీలను కలసికోండి.

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ *
నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * తాడిపత్రి * చీరాల.

దీ కెనరా బ్యాంకింగు కార్పొరేషన్

లిమిటెడ్

(స్థాపితము : 1906.)    (రిజిస్టర్డు ఆఫీసు : ఉడిపి, సౌత్ఇండియా.)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : మంగళూరు-1.

( షెడ్యూల్డు బ్యాంకు )

